బాధిత కుటుంబానికి పరామర్శ

పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్, డిసెంబర్ 28: కన్గుట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడ లక్ష్మణ్ నాయనమ్మ శనివారం మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్క రాజు పరామర్శించారు. ఆయన వెంట సొనాల గ్రామ కమిటీ అధ్యక్షుడు మునేశ్వర్ సోమన్న, కన్గుట్ట మాజీ సర్పంచ్ రమణ, బీ ఊశన్న, సురేందర్, రాములు ఉన్నారు.

పొచ్చెర జలపాతం వద్ద సినిమా షూటింగ్

పాట చిత్రీకరణలో హీరో హీరోయిన్

బోథ్, డిసెంబర్ 28: బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతం వద్ద శనివారం బుల్లెట్ రెడ్డి సినిమాకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన భాగ్యలక్ష్మి బ్యానర్స్‌పై ఆది లక్ష్మి మూవీ బ్యానర్‌పై చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరో ఆది రెడ్డి, హిరోయిన్ అవికలపై పాటను చిత్రీకరించారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు గుర్తింపు తెచ్చే విధంగా పర్యాటక ప్రాంతాల్లో సినిమా షూటింగ్ జరుపుతున్నట్లు చిత్రం యూనిట్ సభ్యులు తెలిపారు.

పత్తి ధర తగ్గింపు

బోథ్, డిసెంబర్ 28 : బోథ్ మార్కెట్ పరిధిలోని జిన్నింగ్ మిలుల్లో జనవరి 2వ తేదీ నుంచి ధర తగ్గిస్తూ సీసీఐ వారు పత్తి కొనుగోలు చేపడుతారని మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి విఠల్ తెలిపారు. అమ్మకానికి ఎంఈసీహెచ్ మోడల్ రకం పత్తి వస్తున్నందున క్వింటాల్‌కు రూ.7421 చెల్లిస్తూ కొనుగోలు చేపడుతారని పేర్కొన్నారు. రైతులు గమనించి కొనుగోళ్లకు సహకరించాలని కోరారు.

1న ఉట్నూర్‌లో పెన్షన్ ఆక్రోష్ భారీ బహిరంగ సభ

ఇచ్చోడ, డిసెంబర్ 28: ఏకీకృత పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 1వ తేదీన ఉట్నూర్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పెన్షన్ ఆక్రోష్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానాన్ని ఆమోదం తెలిపిందని, 2025 ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. జనవరి 5న ఉద్యోగ ఉపాధ్యాయులతో ఉట్నూర్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, ఇచ్చోడ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్,డిసెంబర్ 28 : గుడిహత్నూర్‌లోని ఆదర్శ పాఠశాలలో శనివారం పెన్షన్ ఆక్రోష్ పోస్టర్‌ను మండల సంఘం నాయకుడు శ్రీకాంత్ విడుదల చేశారు. ఏకీకృత పింఛన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 5న ఉట్నూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

CHANGE OF NAME
BY THIS DEED I, THE UNDER SIGNED **MOHIUDDIN S/O. SHAIK MOHAMMED** R/o.H.NO.7-7-44/56/49/1 SANJAYNAGAR, ADILABAD T.S., HAVE CHANGED MY NAME TO **CHUNNU MIYA S/O. SHAIK MOHAMMED** FOR ALL FUTURE PURPOSES.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, కరీంనగర్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

మూతపడ్డ మండల విద్యావనరుల కేంద్రాలు

తాళం వేసి ఉన్న ఇచ్చోడ మండల విద్యావనరుల కేంద్రం

ఇచ్చోడ, డిసెంబర్ 28 : ఇచ్చోడ, సిరికొండ మండలాల్లోని విద్యావనరుల కేంద్రాలు 18 రోజులుగా మూత పడ్డాయి. ఎమ్మార్సీ ఆధ్వర్యంలో పని చేసే సిబ్బంది సీసీవో, ఎంఐఎస్, మెసెంజర్లు, ఐఆర్పీలు, సీఆర్పీలు, పీటీఐలు ఈ నెల 10 నుంచి సమ్మె బాట పట్టడంతో మండలంలో విద్యా వ్యవస్థకు సంబంధించిన పనులు స్తంభించిపోయాయి. మధ్యాహ్న భోజనం బిల్లులు యూడైస్ ప్లేస్, పాఠశాల పర్యవేక్షణకు సంబంధించిన పనులు కొనసాగక విద్యావ్యవస్థ కుంటుపడింది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన తేజాపూర్ అయ్యప్ప స్వాములు

బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌తో తేజాపూర్ అయ్యప్ప స్వాములు

నేరడిగొండ, డిసెంబర్ 28 : తేజాపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శనివారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను నేరడిగొండలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలో అయ్యప్ప స్వామి సన్నిదానం కోసం నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సన్నిదానం నిర్మాణం కోసం ఎమ్మెల్యే కోటా నుంచి నిధులు తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో స్వాములు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ అయ్యప్ప స్వాములు రవీందర్‌రెడ్డి, శోభన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సారెడ్డి, అజయ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, కృతిక్‌రెడ్డి, సాయిరెడ్డి, శ్రీశాంత్, భూపతిరాజు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

బోథ్, డిసెంబర్ 28 : మర్లపల్లి గ్రామానికి చెందిన సానియా బేగంకు సీఎంఆర్ఎఫ్ రూ.20,500 మంజూరయ్యాయి. శనివారం నేరడిగొండలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ కుటుంబీకులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

తాంసి, డిసెంబర్ 28 : తాంసికి చెందిన ఊశన్న యాదవ్ కుమారుడు, గిరిగావ్ డాక్టర్ తులసీరామ్, జామిడి గ్రామానికి హరీశ్ రెడ్డి నాయనమ్మ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ముందుగా పొన్నారి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రమణ కుమారుడు ఆపరేషన్ కావడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, నాయకులు తిరుమల్ గౌడ్, వినోద్ రెడ్డి, ఆనంద్, మహేందర్, రఘు, వెంకటరమణ, రజినీకాంత్ రెడ్డి, అశోక్, రవికాంత్ యాదవ్ కార్యకర్తలు ఉన్నారు.

భోజనాన్ని సమయానికి తీసుకొని చక్కగా చదువుకోవాలి

సోన్, డిసెంబర్ 28 : విద్యార్థులు భోజనాన్ని సమయానికి తీసుకొని చక్కగా చదువుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. శనివారం నిర్మల్ మండలం అనంతపేట్ గ్రామంలోని కేజీబీవీని సందర్శించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు, సిబ్బంది తమ ఉద్యోగం, వేతనాల పెంపు కోసం సమ్మె చేస్తున్నారని, వాళ్లు సమ్మె విరమించేంత వరకు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందితో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని విద్యార్థులు వారికి సహకరించాలని కోరారు. అదే విధంగా వంట సిబ్బంది వండిపెట్టిన ఆహార పదార్థాలను సమయానికి భుజించాలని, ఇబ్బందులు సృష్టించరాదని వారికి తెలిపారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ప్రత్యేకాధికారి దేవిప్రియను అడిగి పరిస్థితిని తెలుసుకున్నారు. మొత్తం 229 మంది విద్యార్థులకుగాను 157 మంది ఉన్నారని తెలిపారు. ఆయన వెంట తాత్కాలిక ఉపాధ్యాయురాలు, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ భానుమూర్తి ఉన్నారు.

పంచాయతీ కార్మికుల ధర్నా

బాసర: ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

బాసర, డిసెంబర్ 28 : బాసరలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట శనివారం గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర కార్మిక చట్టాల ప్రకారం కనీసం రూ. 18వేలు ప్రతి నెల వేతనం చెల్లించాలన్నారు. అదే విధంగా కార్మికులకు ఈఎస్ఐ ఇన్సురెన్స్, పీఎఫ్ భద్రతతో పాటు అందరికీ ఆరోగ్య, జీవిత బీమా ప్రభుత్వం తరుపున ఇవ్వాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి, ప్రతి నెల 1వ తేదీన వేతనం గ్రామ పంచాయతీకి సంబంధం లేకుండా నేరుగా కార్మికుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలన్నారు. డ్యూటీలో ఉండగా చనిపోయిన కార్మికుల కుటుంబీకులకు రూ. 50లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించడంతో పాటు పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీవో గంగాసింగ్‌కు అందజేశారు. తమ డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేంత వరకు నిరంతరంగా ధర్నా కొనసాగిస్తామని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ముథోల్, డిసెంబర్ 28 :తమ ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ ఎంపీడీవో శివ కుమార్‌కు పంచాయతీ కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల నుంచి టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తమ వేతనాలను సరైన సమయంలో అందజే యడంతో పాటు తదితర సమస్యలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో వచ్చే నెల 4 నుంచి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో కేర్బా, శంకర్, సాయిలు, శ్రీకాంత్, పంచాయతీ కార్మికులు ఉన్నారు.

పెంబి: ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

పెంబి, డిసెంబర్ 28: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు.

జాబ్ మేళాకు స్పందన

ఉట్నూర్, డిసెంబర్ 28: ఉట్నూర్‌లోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఐటీడీఏ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. సుమారు 516 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్రంలో పలు కంపనీలతో జాబ్‌మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో 472 ఎస్టీలు, 25 బీసీలు, 19 ఎస్సీ యువత పాల్గొన్నారన్నారు. జీఫోఎస్ సెక్యూరిటీ కంపనీలో 75 మందికి ఉపాధి, అపోలో ఫార్మసీ కంపనీలో ఇద్దరికి, పవర్‌మెంట్ సర్వీసెస్‌లో 11, జేకే గ్రూప్ సెక్యూరిటీ సర్వీస్‌కు 56 మంది, మెడిప్లస్‌కు 24, క్రిషి ఫర్టిలైజర్‌కు 9, జెస్టిన్ ఫౌండేషన్, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్‌కు 20, సీతారాం కంపనీకి 20 మంది, నైపుణ్య శిక్షణకు 195 మంది నిరుద్యోగ యువతను ఎంపిక చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీవో వసంత్ రావ్, ఏపీవో పీవీటీజీ మనోహర్, పీహెచ్‌వో సందీప్, జేడీఎం నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు బంద్

బేల, డిసెంబర్ 28 : బేల మార్కెట్ పరిధిలోని ఆషాపుర జిన్నింగ్‌లో పత్తి కొనుగోళ్లు ఈ నెల 29 నుంచి జనవరి 1వ తేదీ వరకు నిలిపివేస్తున్నామని మార్కెట్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ జనవరి 2 తేదీ నుంచి ప్రతి రోజు 80 వాహనాలకు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని రైతులు సహకరించాలని కోరారు.

కార్యాలయాల ఏర్పాటుకు భవనాల పరిశీలన

భవనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, మాజీ ఎంపీపీ

బోథ్, డిసెంబర్ 28: నూతనంగా ఏర్పడిన సొనాల మండలంలో కార్యాలయాల ఏర్పాటుకు కేటాయించిన భవనాలను శనివారం తహసీల్దార్ సుభాష్ చంద్ర, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పరిశీలించారు. త్వరలోనే కార్యాలయాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భవనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. గదులకు రంగులు వేసి, విద్యుత్ సరఫరా లాంటి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టామన్నారు. వారి వెంట గ్రామస్తులు ఉన్నారు.

రైతుల నష్టపోకుండా చూసుకోవాలి

ఎదులాపురం, డిసెంబర్ 28: కేంద్ర ప్రభుత్వం బావంతర్ భూగ్దాన్ యోజన పథకం విధి విధానాలు తెలుపకుండానే ప్రారంభించడంతో పత్తి రైతుల నష్టపోయే అవకాశం ఉందని అఖిల పక్ష రైతు సంఘం నాయకులు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు కలిసి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ కలిసిన వారిలో అఖిల పక్ష రైతు సంఘం నాయకులు బండి దత్తాత్రి, కొండ రమేశ్, నల్ల గణపతి రెడ్డి, దేవీదాస్, విజ్జగిరి నారాయణ ఉన్నారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన

నార్నూర్, డిసెంబర్ 28 : గాదిగూడ మండలం లోకారి(బీ), దాబా(కే) గ్రామాల్లో క్షయవ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించామని హెల్త్ ఎడ్యూకేటర్ రాథోడ్ రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జారుబాయి, ఏఎన్ఎం రత్నబాయి, హెచ్ఏ ప్రకాశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల కోసం ప్రణాళిక తయారు చేయాలి

ఇంద్రవెల్లి, డిసెంబర్ 28: గ్రామాల అభివృద్ధి పనుల కోసం ప్రణాళిక తయారు చేయాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం ధనోరా(బీ)గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. 2025-26 గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు తయారు చేసే ప్రణాళికపై గ్రామసభలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీవో జీవన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 28: ఖానాపూర్ మండలంలో శనివారం పలు గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. 2025-26 (జీపీడీఎఫ్) గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ఫండ్‌కు నివేదికలు సిద్ధం చేయలని ఎంపీవో చిక్యాల రత్నకర్‌రావు ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా పర్దాన్ కమిటీ ఎన్నికలు జయప్రదం చేయాలి

ఉట్నూర్, డిసెంబర్ 28: ఉట్నూర్ మండలంలోని ఎక్స్‌రోడ్‌లోని ఆదివాసీ పర్దాన్ భవనంలో జనవరి 12న ఆదిలాబాద్ జిల్లా పర్దాన్ సమాజ్ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నందున జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు గేడం నిరంజన్, సోయం రాందాస్, కనక సంతోష్, మెస్రం కేశవ్‌రావ్ అన్నారు. శనివారం ఉట్నూర్‌లోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా ఎన్నికలు 12న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నందున మేధావులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నిరుద్యోగులు, ఉద్యమ నాయకులు, యూత్ కమిటీ నాయకులు రావాలన్నారు. సమావేశంలో గేడం భరత్, మడావి బాలాజీ, పుర్క గజానంద్ పాల్గొన్నారు.

సీఆర్టీల సమస్య అసెంబ్లీలో ప్రస్తవిస్తా

ఉట్నూర్, డిసెంబర్ 28: సీఆర్టీల సమస్యను అసెంబ్లీలో ప్రస్తవిస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట సీఆర్టీల 13వ రోజు రిలే దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్టీల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాథోడ్ రితేశ్, బీజేపీ నాయకులు, సీఆర్టీలు పాల్గొన్నారు.

ఇసుక లారీని పరిశీలించిన మైనింగ్ అధికారులు

భీంపూర్, డిసెంబర్ 28 : తాంసి(కే) పెన్‌గంగ నుంచి మహారాష్ట్ర వైపు అక్రమ రవాణా అవుతున్న ఇసుక లారీని పోలీసులు ఈ నెల 22న పిప్పల్‌కోటి వద్ద స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. మైనింగ్ శాఖ అధికారులు శనివారం భీంపూర్‌లో ఉన్న ఇసుక లారీని పరిశీలించారు. అందులో ఉన్న ఇసుక నిలువను లెక్కకట్టారు. నిబంధనలమేర జరిమానా విధించనున్నారు.

పొదల్లోకి దూసుకెళ్లిన కారు: ఇద్దరికి గాయాలు

ఎదులాపురం, డిసెంబర్ 28: పొదల్లోకి కారు దూసుకెళ్లి ఇద్దరికి గాయాలైనా ఘటన మావల మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇచ్చోడ నుంచి ఆదిలాబాద్ వైపు వస్తున్న కారుకు జాతీయ రహదారిపై కుక్క అడ్డు రావడంతో దానిని తప్పించబోయే క్రమంలో పక్కనున్న చెట్ల పొదల్లోకి దూసుకు పోయింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న పవన్, ప్రవీణ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వారిని రిమ్స్‌కు తరలించారు.

టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

ఎదులాపురం, డిసెంబర్ 28: వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తనిఖీ చేశారు. తనిఖీకు వచ్చిన డీఎస్పీకి సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ కౌంటర్, పలు రికార్డులు పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న వివిధ కేసుల పురోగతిని టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్‌రావ్‌ను అడిగి తెలుసుకున్నారు. దొంగతనాలు జరగకుండా ప్రజలకు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమంతో పాటు, గస్తీ నిర్వహించాలన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

హత్యాయత్నానికి పాల్పడిన భర్త అరెస్ట్

ఎదులాపురం, డిసెంబర్ 28: భార్యను వేధింపులు గురి చేయడంతో పాటు హత్యాయత్నానికి పాల్పడిన భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ బీ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్‌లోని బొక్కలగూడలో నివాసముంటున్న సయ్యద్ అన్వర్ అతని భార్యను వేధింపులకు గురి చేయడంతో పాటు, శుక్రవారం రాత్రి హత్యయత్నానికి పాల్పడ్డాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పత్తి పంట పరిశీలన

జైనథ్, డిసెంబర్ 28: లక్ష్మిపూర్ గ్రామంలో పత్తి పంటను కలెక్టర్ రాజర్షి షా వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులతో శనివారం పరిశీలించారు. జిల్లాలో పత్తి పంటను డిసెంబర్ నెల తర్వాత గులాబీ రంగు పురుగు రైతులను నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నందున పత్తి పంటను పొడగించకుండా వ్యవసాయ శాస్త్రవేత్తాలు, వ్యవసాయాధికారుల సూచనలు తీసుకొని నీటి వసతి ఉన్న వారు వేరే అనుకూల పంటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయి శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్, కృషి విజ్ఞాన కేంద్రం సాంకేతిక వ్యవసాయాధికారి వెండి విశ్వామిత్ర, మండల వ్యవసాయాధికారులు జైనథ్, బేల కుమారి పూజ, సాయి తేజ్ రెడ్డి, ఏఈవో, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డీఐఈవో

బేల, డిసెంబర్ 28: బేలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం డీఐఈవో రవీందర్ కుమార్ తనిఖీ చేశారు. అధ్యాపక బృందం, విద్యార్థులకు హాజరు పరిశీలించారు. కళాశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, పరీక్ష ఫలితాలు, వార్షిక ప్రణాళిక, 90 రోజుల ప్రణాళిక, ఎంసెట్, నీట్ పోటీ పరీక్షలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ భగవాన్లు, అధికారులు, అధ్యాపకులు ఉన్నారు.

చెట్లను వనమాలి యాప్‌లో కాప్చర్ చేసిన ముక్రా(కే) గ్రామస్తులు

చెట్ల ఫొటోలను ఆన్‌లైన్ చేస్తున్న ముక్రా(కే) గ్రామస్తులు

ఇచ్చోడ, డిసెంబర్ 28: జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా నాటిన ప్రతి మొక్కను శనివారం ముక్రా(కే) గ్రామస్తులు వనమాలి యాప్‌లో కాప్చర్ చేసి ఆన్‌లైన్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో నాటిన ప్రతి మొక్కను ఆన్‌లైన్ చేయడం ద్వారా ప్రతి మొక్కకు బార్ కోడ్ వస్తుందన్నారు. ఇలా ఆన్‌లైన్‌లో ప్రతి మొక్కను కాప్చర్ చేయడం ద్వారా గ్రామంలో మొక్కలు ఎక్కడ ఎలా ఉన్నాయో చూడవచ్చని, మొక్కల 100 శాతం సంరక్షణ చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించి అన్ని జీవరాశులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముక్రా(కే)లో నాటిన ప్రతి మొక్కను ఫోన్ ద్వారా వనమాలి యాప్‌లో ఆన్‌లైన్ చేయడం రాష్ట్రంలోనే తొలి గ్రామం అని మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఎగుమతి ప్రమోషన్ కమిటీ సమావేశం

ఎదులాపురం, డిసెంబర్ 28: జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన శనివారం జిల్లా స్థాయి మొదటి ఎక్స్ పోర్ట్ కమిటీ మీటింగ్ నిర్వహించి కాటన్ ఎక్‌పోర్ట్ గురించి చర్చించారు. ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖాధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ నాబార్డ్, సీసీఐ, మార్కఫెడ్, వ్యవసాయ శాఖాధికారులు ఉంటారని తెలిపారు. జిల్లా స్థాయి ఎగుమతి ప్రమోషన్ కమిటీ ఎజెండా అంశాలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లు యజమానులు, కాటన్ ఎక్స్‌పోర్టర్స్, విక్రాంత్ కుమార్, ఖేతన్, భజరంగ్ లాల్ అగర్వాల్, ప్రకీత్ అగర్వాల్, దీపక్ పాల్గొన్నారు.

టీబీ రహిత జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలి

టీబీ రహిత జిల్లా ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీబీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వంద రోజుల టీబీ కాంపెన్‌లో సందర్భంగా, ఆరోగ్య పాఠశాల కార్యక్రమం పురస్కరించుకొని, శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ట్రైనీ కలెక్టర్ అభిగ్యన్, డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్, డీటీసీవో డాక్టర్ సుమలత, మెడికల్ ఆఫీసర్ సాయి ప్రియతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాలలో భాగంగా టీబీపై అవగాహనను ఒక రోజు కేటాయించి, విద్యార్థులందరికీ వ్యాధి లక్షణాలు, పరీక్షలు, మందు చికిత్స గురించి వివరించాలన్నారు.

జిల్లా స్థాయి లేఅవుట్ కమిటీ సమావేశం

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ తెలంగాణ మున్సిపల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ (లేఅవుట్ అండ్ సబ్-డివిజన్) రూల్స్, లే అవుట్ ఆమోదం కోసం జిల్లా స్థాయి లే అవుట్ కమిటీతో కలెక్టర్ రాజర్షి షా తన ఛాంబర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ